ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

సోమవారం 06 నవంబర్ 2023

## క్షణికావేశంలో దాడి.. వ్యక్తి మృతి... అంబర్ పేట పీఎస్ పరిధిలో ఘటన



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 7:** స్వల్ప వివాదం కారణంగా ఓ వ్యక్తి తలపై కర్రతో కొట్టడంతో అతను తీవ్ర గాయాల పాలై దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన అంబర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుందిజ ఇన్ స్పెక్టర్ డి.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. అంబర్ పేట బాపునగర్ కు చెందిన శ్రీనివాసరాజు (33) ప్రైవేటు ఉద్యోగి కాగా.. ఈయన మొదట భార్య చనిపోగా రెండో వివాహం చేసుకున్నాడు. రెండో భార్య ఉండగానే గత ఏడాది క్రితం అదే ప్రాంతానికి చెందిన మౌనిక అనే యువతిని రెండో భార్య అంగీకారంతో మూడో ప్రేమ వివాహం చేసుకున్నాడు. అయితే ఇదే ప్రాంతంలో నివాసం ఉంటున్న మౌనిక మామ పుష్పరాజు , శ్రీనివాస్ మధ్య గత సోమవారం రాత్రి 8 గంటల సమయంలో స్వల్ప వివాదం చోటుచేసుకుంది .మాట మాట పెరగడంతో వారించడానికి ప్రయత్నించిన పుష్పరాజు భార్యపై శ్రీనివాస్ చేయి చేసుకున్నాడు. దీంతో తీవ్ర ఆవేశానికి లోనైన పుష్పరాజు అక్కడే ఉన్న పెద్దకర్రతో శ్రీనివాసరాజు పై దాడికి దిగాడు. తలకు తీవ్రగాయం కాగా శ్రీనివాస్ రాజును ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శ్రీనివాస్ రాజు మంగళవారం మృతి చెందారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



వందేండ్లలో ఈ పదేండ్లే తెలంగాణ ప్రశాంతంగా ఉంది: సీఎం కేసీఆర్



2లో

అలా చేస్తే నేను నామినేషన్ కూడా వేయను: రేవంత్ రెడ్డి సవాల్



2లో

హుజూరాబాద్, గజ్వేల్ నియోజకవర్గాల్లో తన మెజార్టీపై ఈటల రాజేందర్ వ్యాఖ్య



2లో

## అంబర్‌పేటలో విక్టరీ

# ముమ్మాటికీ మాదేనంటున్న కాంగ్రెస్

- ఇద్దరు ఉద్దండులు మధ్య ఎందుకింత ధీమా
- నియోజకవర్గంలో అడ్రస్ లేని పార్టీకి అంత ధైర్యం ఎట్లచ్చొంది...
- పార్టీకి పెద్ద దిక్కు వీహెచ్ ను పక్కకు పెట్టారా..
- అంతా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కనుసన్నల్లో నేనా..
- నేను ఎవరికీ పోటీ కాను... నన్నే ఇద్దరు ఢీ కొట్టాలంటున్నరోహిణ్ రెడ్డి
- నియోజకవర్గంలో డాక్టర్ సాబ్ అసలు వ్యూహం ఏంది..?





ఇయ్యాల్టి POLL POINT ముచ్చట్లు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 7:** సంచలనాలకు మారు పేరుగా నిలిచిన అంబర్ పేట నియోజకవర్గంలో పొలిటికల్ హీట్ రోజు రోజుకూ రాజుకుంటుంది. నియోజకవర్గంలో ప్రత్యర్థి ఎవరైనా తగ్గేదేలే అంటూ ప్రచారం పర్వంలో బీఆర్ఎస్ ముందుండగా .. అభ్యర్థుల ప్రకటన జాప్యంతో కాస్త లేటుగా బరిలోకి దిగిన బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు ప్రచారం పర్వాన్ని ఇప్పుడిప్పుడే షురూ చేశారు. అంబర్ పేటలో బీఆర్ఎస్ ది వన్ సైడ్ వారే అనుకుంటున్న తరుణంలో బీజేపీ అభ్యర్థి కృష్ణయాదవ్ బరిలో దిగడంతో ద్విముఖ పోటీ ఉంటోందని చర్చ మొదలవగా.. గత 25 ఏండ్లుగా అంబర్ పేటలో అతా పతాలేని కాలం చెల్లిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రోహిణ్ రెడ్డి నేను ఎవరికీ పోటీ కాను... నా తోనే ఇద్దరు పోటీ అంటూ గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ధీమా వెనుక అసలు ఆంతర్యమేంటి... ఇద్దరు ఉద్దండుల మధ్య గెలుపు ధీమా పై రోహిన్ రెడ్డి వ్యూహం ఎంత వరకు ఫలిస్తోంది...? ఇయ్యాల్టి ' పోల్ పాయింట్' ముచ్చట్లలో

### ఇద్దరు ఉద్దండుల మధ్య కాలం చెల్లిన కాంగ్రెస్

అంబర్ పేటలో గత 25 ఏండ్లుగా అతా పతాలేని కాలం చెల్లిన కాంగ్రెస్ పార్టీ కి తాజాగా ఆ పార్టీ అభ్యర్థి డాక్టర్ రోహిణ్ రెడ్డి నేను ఎవరికీ పోటీ కాను... నా తోనే ఇద్దరు పోటీ అంటూ గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి రోహిణ్ రెడ్డి పుట్టి పెరిగింది అంబర్ పేట బర్కత్ పురా లో నైనా జూబ్లిహిల్స్ లో స్థిరపడ్డాడు. కాంగ్రెస్ సీనియర్ నేతగా, టీపీసీసీ ఖైరాతాబాద్ జిల్లా అధ్యక్షుడిగా విధులు నిర్వర్తి సూ మంచి పేరు తెచ్చుకున్నరోహిణ్ రెడ్డి ఖైరతాబాద్ నియోజకవర్గంలో పూర్తి స్తాయిలో పట్టు సాధించారు. రోహిణ్ రెడ్డి ఆ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని పార్టీ హైకామాండ్ కు విన్నవించుకున్నాడు. కొన్ని అన్యూహ్య పరిణామాలతో కాంగ్రెస్ అంబర్ పేట నియోజకవర్గం అభ్యర్థిగా పార్టీ ప్రకటించడంతో అయినా సరే అంటూ సమరానికి సై అన్నారు.. కానీ ఇప్పటికే నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఎన్నికల ప్రచార శైలి హోరెత్తుతండడం , ప్రజల స్పందనతో రెండో సారి గెలుపు ఇప్పటికే ఖాయమైందని కేవలం మెజార్టీ కోసమే ప్రయత్నిస్తున్నామని గులాబీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తుండగా.. ఇక బీజేపీ అభ్యర్థి మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ అంబర్ పేట కంచుకోటపై ఈ సారి బీజేపీ జెండా ఎగరవేయాలని సుధీర్ఘకాలం పాటు రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన కసిగా ఉన్నారు. ఈ రెండు పార్టీలను ఎదుర్కొనేందుకు రోహిణ్ రెడ్డి ఇప్పటికే పక్కా ప్లాన్ తో రంగంలోకి దిగారు..

### రోహిణ్ రెడ్డికి గెలుపుపై ఎందుకింద ధీమా...?

నియోజకవర్గానికి పెద్ద దిక్కుగా ఉన్న వీహెచ్ ను నమ్ముకుంటే ఇక్కడ పరిస్థితి గతంలో జరిగిన ఎన్నికల్లో ఫలితాలే రిపీట్ అయితాయని ఆ పార్టీ నేతలే బహిరంగంగా చర్చించుకుంటుండా .. తన దైన శైలిలో మొక్కుబడిగా వీహెచ్ కు ప్రచారంలో మర్యాద ఇస్తూనే కాస్త పక్కకు పెట్టినట్లు పార్టీలో గుసగుసలు మొదలయ్యాయి. వీహెచ్ కూడా మీ ఇష్టం రా బై ఏమన్న చేసుకోండ్రి నేను కాస్త సైలెంట్ గా నే ఉంటానని సిగ్నల్ ఇచ్చినట్లు చర్చ నడుస్తోంది. అయితే క్రమం తప్పకుండా ప్రతి రోజూ రోహిణ్ రెడ్డి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కలుస్తూ ఆయన కనుసన్నల్లోనే రాజకీయ వ్యూహం అమలు చేస్తోన్నట్లు తెలుస్తోంది. గెలుపు వ్యాహం లో భాగంగా ఓ వైపు ప్రచార శైలిలో దూసుకు పోతూనే.. మరో వైపు ఇతర పార్టీలకు చెందిన నారాజ్ నేతలు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరితే పార్టీకి బాగా హైప్ వస్తుందని నమ్ముతున్నట్లు తెలుస్తోంది.

### ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ స్పెషల్ డ్రైవ్

ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ స్పెషల్ డ్రైవ్ చేస్తున్నట్లు సమాచారం. ఈ స్పెషల్ డ్రైవ్ ఎందుకంటే ప్రత్యర్థి పార్టీల్లోని ప్రముఖ నేతలను ఆకర్షించేందుకు బీఆర్ఎస్ కు చెందిన కొందరు మాజీ కార్పొరేటర్లు, పలు బీసీ సామాజిక సంఘాల నేతలతో కూడా హస్తంపార్టీ నేతలు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. బీఆర్ఎస్, బీజేపీల్లోని కీలక నేతలు, ద్వితీయశ్రేణి నేతలపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టిపెట్టినట్లు పార్టీవర్గాలు చెబుతున్నాయి. దీంతో పాటునియోజకవర్గంలో అధికంగా ఉన్న ముస్లిం మైనార్టీ ఓట్లను రాబట్టు కునేందుకు ఇప్పటికే వ్యూహ రచన చేసిన రోహిణ్ రెడ్డి అందులో సక్సెస్ అయినట్లు కూడా చర్చ జరుగుతోంది. అయితే ఇతర పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరితే పార్టీకి బాగా హైప్ వస్తుందని రోహిణ్ రెడ్డి బలంగా నమ్ముతున్నారు. వారంరోజుల పాటు ఇతర పార్టీల్లోని నేతలను చేర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీ స్పెషల్ డ్రైవ్ మొదలుపెట్టిందని సమాచారం .ఈ స్పెషల్ డ్రైవ్ గనుక సక్సెస్ అయితే ఇదే ఊపుతో ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించటం ఖాయమని హస్తంపార్టీ నమ్ముతోంది.

### ఊగిసలాటలో పలు పార్టీల నారాజ్ నేతలు

కాంగ్రెస్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఊగిసలాటలో ఉన్న నేతలంతా గట్టి నిర్ణయం తీసుకుని కాంగ్రెస్ లో చేరటం ఖాయమని అనుకుంటున్నారు సీనియర్ నేతలు. పార్టీ అధికారంలోకి రాగానే వస్తే ఆయా నేతలకు ఇచ్చిన హామీలకు తగ్గట్లుగా నెరవేర్చాలని కూడా డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇదంతా చూస్తుంటే అంబర్ పేట ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ పకడ్బందీగా ఎంతటి గ్రౌండ్ వర్క్ చేస్తోందో అర్థమవుతోంది. విషయం ఏమిటంటే రాబోయే ఎన్నికల్లో గనుక అధికారంలోకి రాకపోతే కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు కష్టమనే అనుకోవాలి. ఎందుకంటే గత 25 ఏండ్ల నుంచి కాంగ్రెస్ జవసత్వాలన్నీ కోల్పోయింది. అందుకనే చావో రేవో అన్నట్లుగా రోహిణ్ రెడ్డి పార్టీ శ్రేణులతో పాటు అసమ్మతి నేతలు, ఇతర పార్టీల నేతలను ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేస్తే ఫలితం ఎలాగుంటుందో వేచి చూడాల్సిందే.



అంబర్ పేట డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తోన్న కాంగ్రెస్ అభ్యర్థి రోహిణ్ రెడ్డి



పటేల్ నగర్ లో కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ చేయి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న డాక్టర్ రోహిణ్ రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 7



ప్రధాని మోదీ పాల్గొన్న బీసీ ఆత్మగౌరవసభ వేదికపై ఈటల రాజేందర్, బండి సంజయ్, పవన్ కళ్యాణ్ తో అంబర్ పేట బీజేపీ అభ్యర్థి, మాజీ మంత్రి సి. కృష్ణ యాదవ్

– ఇయ్యాల్టి న్యూస్



ప్రధాని మోదీ తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించిన సందర్భంగా వివిధ బీసీ కుల సంఘాలు, బిజెపి కార్యకర్తలతో బాగ్ అంబర్‌పేటలో మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. డివిజన్ బీజేపీ అధ్యక్షుడు చక్కజగన్ ఆధ్వర్యంలో రెడ్ బిల్డింగ్ చౌరస్తా నుండి డివిజన్‌లోని వివిధ బస్తీలలో నిర్వహించిన పాదయాత్రలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్.ఎన్ గౌతమ్ రావు, ఏడెల్లి అజయ్ కుమార్‌తోపాటు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. – ఇయ్యాల్టి న్యూస్

# మా ఓటు కారుకే

## గోల్నాక ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కాలేరు కు అనూహ్య స్పందన



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 7:** నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఎన్నికల ప్రచారానికి రోజు రోజుకూ అనూహ్య స్పందన లభిస్తోంది. మంగళవారం గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జైస్వాల్ గార్డెన్ , తిరుమలనగర్ తదితర ప్రాంతాల్లో ఆయన తన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల మద్దతు కోరారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను మరోసారి ఆశీర్వదించాల ని ప్రజలను కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు అమలు కావడంతో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఎంతగానో విశ్వసిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ప్రజలంతా బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ పరిపాలనకు జనం జేజేలు పలుకుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.






# ఎల్బీ స్టేడియం ఆశీర్వాదంతో ప్రధానిని అయ్యా...

- బీసీ ఆత్మగౌరవ సభలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్న ప్రధాని మోదీ
- తెలంగాణకు ఇప్పుడు ఎల్బీ స్టేడియం సాక్షిగా బీసీ సీఎం వస్తున్నారని ధీమా
- కాంగ్రెస్, బీఆర్ఎస్ డీఎన్ఏలో మూడు అంశాలు కామన్‌గా ఉన్నాయన్న మోదీ
- బీసీ, ఎస్సీ, ఎస్టీల ఆకాంక్షలను ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆగ్రహం
- బీఆర్ఎస్ నేతలకు లిక్కర్ స్కాంతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణ
- అవినీతికి పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని వ్యాఖ్య
- నియామక పరీక్షల్లో అవకతవకలు ఇక్కడ కామన్ అయ్యాయని విమర్శలు

## ఇప్పుడు బీసీ ముఖ్యమంత్రిని చేసుకుందాం: నరేంద్రమోదీ



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , నవంబర్ 7:** బీసీల ఆత్మగౌరవ సభలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో బీజేపీ నిర్వహించిన ఆత్మగౌరవ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎల్బీ స్టేడియంతో తనకు అనుబంధం ఉందని, పదేళ్ల క్రితం ఈ స్టేడియంలో ప్రజలు ఆశీర్వదించడంతో తాను ప్రధానిని అయ్యానని వ్యాఖ్యానించారు. ఇదే మైదానం సాక్షిగా ఇప్పుడు తెలంగాణకు బీసీ ముఖ్యమంత్రి రాబోతున్నారన్నారు. నాటి నా సభలో ప్రసంగం కోసం టిక్కెట్ పెట్టారని, దేశంలోనే ఇదో కొత్త ప్రయోగం అన్నారు. తొమ్మిదేళ్లుగా తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వ్యతిరేక ప్రభుత్వం ఉందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం జరిగిందని, కానీ అది నెరవేరలేదన్నారు. బీసీ, ఎస్సీ,

మిగతా..2లో

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/



## 12 మంది అభ్యర్థులతో బీజేపీ నాలుగో జాబితా విడుదల




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 7:** అభ్యర్థుల జాబితా ప్రకటనలో బాగా వెనకబడిన తెలంగాణ బీజేపీ తాజాగా నాలుగో జాబితాను ప్రకటించింది. 12 మంది అభ్యర్థులతో తాజా జాబితాను విడుదల చేసింది. 52 మందితో తొలి జాబితా విడుదల చేసిన బీజేపీ.. ఆ తర్వాత ఒకే ఒక్క అభ్యర్థితో రెండో జాబితా విడుదల చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ తర్వాత ప్రకటించిన మూడో జాబితాలో 35 మందికి చోటు కల్పించగా, తాజా జాబితాలో మరో 12 మంది అభ్యర్థులను ప్రకటించింది. మొత్తంగా ఇప్పటి వరకు 100 మంది అభ్యర్థులను ప్రకటించింది.అభ్యర్థులు వీరే..బీజేపీ ప్రకటించిన తాజా జాబితా ప్రకారం.. చెన్నూరు నుంచి దుర్గం అశోక్, ఎల్లారెడ్డి నుంచి సుభాష్‌రెడ్డి, వేములవాడ నుంచి తుల ఉమ, హుస్నాబాద్ నుంచి శ్రీరామ్ చక్రవర్తి, సిద్దిపేట నుంచి దూది శ్రీకాంత్‌రెడ్డి, వికారాబాద్ నుంచి నవీన్‌కుమార్, కొడంగల్ నుంచి బంటు రమేశ్‌కుమార్, గంరద్వాల నుంచి బోయ శివ, మిర్యాలగూడ నుంచి సాదినేని శ్రీనివాస్, మునుగోడు నుంచి చలమల కృష్ణారెడ్డి, నకిరేకల్ నుంచి మొగులయ్య, ములుగు నుంచి అజ్మీర ప్రహ్లాద్ నాయక్ బరిలోకి దిగుతున్నారు.

## వందేండ్లలో ఈ పదేండ్లే తెలంగాణ ప్రశాంతంగా ఉంది: సీఎం కేసీఆర్



**ఇయ్యాల్టి న్యూస్, పెద్ద పల్లి, నవంబర్ 7:** ఈ వందేండ్లలో ఈ పదేండ్లే తెలంగాణ ప్రశాంతంగా ఉన్నది.. రాష్ట్రంలో కర్ఫ్యూ లేదు.. లొల్లి లేదు అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం గత పదేండ్ల నుంచి ప్రశాంతంగా ఉంది. ఈ 100 ఏండ్లలో ఈ పదేండ్లే తెలంగాణ ప్రశాంతంగా ఉన్నది. కర్ఫ్యూ లేదు.. పంచాయితీ లేదు.. లొల్లి లేదు. మంచిగా ఉన్నది.. అందరం కలిసిమెలిసి బతుకుతున్నాం. అదే కాంగ్రెస్ ఉన్నప్పుడు తెల్లారితే కర్ఫ్యూ, మతకల్లోలాలు, ఆ పంచాయితీలన్నీ ఎవరు పెట్టారో ఆలోచించాలి. ఓటు అనేది ముఖ్యం. పాలిటిక్స్ కూడా చాలా ముఖ్యం. రాయి ఏందో.. రత్నం ఏందో గుర్తు పట్టాలి. పార్టీల వైఖరి కూడా చాలా ముఖ్యం అని కేసీఆర్ అన్నారు.

## కంటి ఆపరేషన్ పూర్తయ్యాక చిరునవ్వులు చిందిస్తూ చంద్రబాబు..
### సోషల్ మీడియాలో సందడి చేస్తున్న ఫొటో



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 7:** టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు మంగళవారం హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రిలో కంటికి శస్త్రచికిత్స చేయించుకున్నారు. క్యాటరాక్ట్ సమస్యతో బాధపడుతున్న ఆయన గతంలో ఓ కంటికి శస్త్రచికిత్స చేయించుకున్నారు. మంగళవారం రెండో కంటికి చేయించుకున్నారు. చంద్రబాబు కంటి ఆపరేషన్ కు సంబంధించిన ఫొటో తాజాగా సోషల్ మీడియాలో దర్శనమిస్తోంది. శస్త్రచికిత్స పూర్తయ్యాక చంద్రబాబు చిరునవ్వులు చిందిస్తుండడం ఆ ఫొటోలో చూడొచ్చు. కాగా, ఆపరేషన్ పూర్తయ్యాక చంద్రబాబు తన నివాసానికి వెళ్లిపోయినట్టు తెలుస్తోంది

## చిల్లర నాణేలతో నామినేషన్ దాఖలు చేయాలని వస్తే...
### తిరస్కరించిన రిటర్నింగ్ అధికారి



**ఇయ్యాల్టి న్యూస్, జహీరాబాద్, నవంబర్ 7:** బహుజన ముక్తి పార్టీ అభ్యర్థి చంద్రకాంత్ మంగళవారం... జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు పూర్తి చిల్లరతో నామినేషన్ దాఖలు చేసేందుకు ప్రయత్నించారు. కానీ రిటర్నింగ్ అధికారులు ఆ చిల్లర తీసుకోవడానికి నిరాకరించడంతో ఆ తర్వాత నోట్ల రూపంలో రూ.5000 చెల్లించి నామినేషన్ దాఖలు చేశారు. ఆయన మొత్తం రూ.10 నాణేలు తీసుకు వచ్చారు. నామినేషన్ దాఖలు అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశంలో, రాష్ట్రంలో చిల్లర రాజకీయాలకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉందనే ఉద్దేశ్యంతోనే తాను చిల్లరను జమ చేసుకొని, నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చానన్నారు. మంచి రాజకీయాలను బలపరచాలన్నారు. ప్రజలకు మేలు చేసే వారిని అసెంబ్లీకి పంపించాలన్నారు. ఈ నాణేలను చాలాకాలంగా తాను కూడబెట్టానని, కానీ రిటర్నింగ్ అధికారి తిరస్కరించారన్నారు. తాను తెచ్చిన నాణేలు ఆర్బీఐ ముద్రించిన నాణేలే అన్నారు. కానీ వాటిని తీసుకొని ఉంటే బాగుండేదన్నారు.

## హుజూరాబాద్, గజ్వేల్ నియోజకవర్గాల్లో తన మెజార్టీపై
### ఈటల రాజేందర్ వ్యాఖ్య



**ఇయ్యాల్టి న్యూస్, గజ్వేల్, నవంబర్ 7:** మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మంగళవారం గజ్వేల్ అసెంబ్లీ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డితో కలిసి వెళ్లి ఆయన నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఈటల మాట్లాడుతూ... ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ఓటు అనే ఆయుధం ఏకే47 వంటిదన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి ఖాయమన్నారు. తనకు హుజూరాబాద్ కంటే గజ్వేల్‌లోనే అత్యధిక మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాను నామినేషన్ దాఖలు చేస్తానంటే వేలాదిమంది వచ్చారని ఆనందం వ్యక్తం చేశారు.

## నేను ముఖ్యమంత్రి అయ్యేరోజు వస్తుంది..
### కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



**ఇయ్యాల్టి న్యూస్, నల్లగొండ, నవంబర్ 7:** ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి ముఖ్యమంత్రి అయ్యే రోజు వస్తుందని, ఏదో ఒకరోజు తాను సీఎంను అవుతానని భువనగిరి ఎంపీ, నల్గొండ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రోడ్డు షోలో మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ మాయమాటలు చెప్పి గత ఎన్నికల్లో విజయం సాధించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తమకు నష్టం జరుగుతుందని తెలిసినా సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారన్నారు. కానీ తెలంగాణ ఇచ్చిన లక్ష్యం నెరవేరలేదన్నారు. రైతులు, చేనేత కార్మికులు, విద్యార్థుల ఆత్మహత్యల కోసం తెలంగాణను తెచ్చుకోలేదన్నారు.ఉద్యోగాల భర్తీలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు. పోలింగ్ చివరి రోజున రైతుబంధు డబ్బులు వేస్తారని, ఎవరూ మోసపోవద్దని హితవు పలికారు. నల్గొండలో ప్రస్తుతం కనిపిస్తోన్న అభివృద్ధి తాను చేసిందే అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తాము ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ కట్టిన నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు డెబ్బై ఏళ్లయినా చెక్కు చెదరలేదని, కానీ కేసీఆర్ కట్టిన కాళేశ్వరం బ్యారేజీ అప్పుడే బీటలు వారిందన్నారు. డిసెంబర్ 9 మన లక్కీ నెంబర్ అని, ఆ రోజు సోనియా పుట్టిన రోజు అని, ఆ రోజే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు.

## అలా చేస్తే నేను నామినేషన్ కూడా వేయను: రేవంత్ రెడ్డి సవాల్



**ఇయ్యాల్టి న్యూస్,అలంపూర్, నవంబర్ 7:** ధరణిని రద్దు చేస్తే రైతుబంధు రాదని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. అలంపూర్‌లో కాంగ్రెస్ ప్రజా గర్జన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రూ.100 కోట్లతో జోగులాంబ ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని కేసీఆర్ గతంలో చెప్పారని, కానీ ఈ రోజు ఆ గుడి పరిస్థితి ఎలా ఉందో అందరూ అర్థం చేసుకోవాలన్నారు. తమ పార్టీ అభ్యర్థి సంపత్ కుమార్ ఇక్కడి నుంచి గెలవాలని అమ్మవారిని దర్శించుకొని వచ్చానన్నారు. తామేదో 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని కేసీఆర్ చెబుతున్నారని, కానీ ఉచిత విద్యుత్ ఆలోచన చేసిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఇరవై నాలుగు గంటల విద్యుత్ వస్తుందా? సబ్ స్టేషన్‌లకు వెళ్ళి చూద్దామా? అని సవాల్ చేశారు. 24 గంటల ఉచిత విద్యుత్ కాంగ్రెస్ ఇస్తుందన్నారు. ఇప్పుడు 24 గంటల విద్యుత్ వస్తోందని నిరూపిస్తే తాను నామినేషన్ కూడా వేయనని సవాల్ చేశారు.కాంగ్రెస్ పార్టీ నీలం సంజీవరెడ్డిని రాష్ట్రపతిని చేస్తే వెంకట్రామిరెడ్డి ఇప్పుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వెంకట్రామిరెడ్డి తనకు మిత్రుడని, అందుకే పాత మిత్రత్వం ఉంది కాబట్టి అడుగుతున్నానని... దొర వద్ద జీతానికి కుదిరావా? అని ప్రశ్నించారు. ఆయన చేస్తే రాజకీయాలు చేస్తాడు లేదంటే ఇంట్లో కూర్చుంటాడని భావించామని, కానీ దొర వద్ద జీతానికి కుదురుతావా? అని మండిపడ్డారు. కేసీఆర్ ఇచ్చిన ఏ హామీలను నెరవేర్చలేదన్నారు. బోయల్ని ఎస్టీల్లో చేరుస్తామని మోసం చేశారన్నారు. ఆ వర్గానికి ఎమ్మెల్సీ ఇచ్చే బాధ్యత తనది అన్నారు. ఇక్కడ ఆర్డీఎస్ సమస్యను పరిష్కరించే బాధ్యతను తాను తీసుకుంటానన్నారు.

## ఎల్బీ స్టేడియం ఆశీర్వాదంతో ప్రధానిని అయ్యా...

మొదటిపేజీ తరువాయి..

ఎస్టీల ఆకాంక్షలను ఇక్కడి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇలాంటి వారిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు మార్పును కోరుకుంటున్నారన్నారు. అదే సమయంలో అబ్దుల్ కలాంను, ద్రౌపది ముర్ములను రాష్ట్రపతిని చేసింది తామే అన్నారు. లోక్ సభలో తొలి దళిత స్పీకర్ బాలయోగిని చేసింది కూడా బీజేపీయే అన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ డీఎన్ఏలో మూడు అంశాలు కామన్‌గా ఉన్నాయన్నారు. అవినీతి, కుటుంబ పాలన, బుజ్జగింపు రాజకీయాలు ఆ రెండు పార్టీల లక్షణాలు అని విమర్శించారు. కాంగ్రెస్... బీఆర్ఎస్ సీ టీమ్ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వేర్వేరు కాదని గుర్తుంచుకోవాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు అత్యధిక సీట్లు ఇచ్చింది బీజేపీయే అన్నారు. బీసీల ఆకాంక్షలను నెరవేరుస్తామని చెప్పారు. బీసీలకు ఏడాదికి రూ.1000 కోట్ల ఫండ్స్ ఇస్తామని బీఆర్ఎస్ చెప్పింది కానీ చేయలేదన్నారు. కేంద్ర కేబినెట్లో అత్యధిక బీసీలు కేంద్రమంత్రులుగా ఉన్నారన్నారు. ఓబీసీలకు చెందిన ఎక్కువ మందికి ఎంపీలుగా బీజేపీ అవకాశమిచ్చిందన్నారు. తెలంగాణలో ఈసారి బీజేపీని గెలిపించి బీసీని సీఎంగా చేసుకోవాలన్నారు.

### మోదీ నోట తెలుగు మాటలు....

ప్రధాని నరేంద్ర మోదీ ఈ సభలో సమ్మక్క సారలమ్మ... యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారిని తలుచుకున్నారు. ప్రసంగం సమయంలో నీళ్లు, నిధులు, నియామకాలు అనే పదాల్ని తెలుగులో పలికారు. నా కుటుంబ సభ్యులారా.. అంటూ పలుమార్లు పలికి అందరినీ అలరించారు. పుణ్యభూమి తెలంగాణకు ప్రమాణాలు అని వ్యాఖ్యానించారు.

## పవన్ కల్యాణ్‌ను వాడుకుంటున్నారు: బీజేపీ సీ ఆత్మగౌరవ సభపై వీహెచ్




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 7:** బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీ ఆత్మగౌరవ సభపై కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంత రావు మంగళవారం స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోదీకి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలు గుర్తుకు వచ్చారా? అని ప్రశ్నించారు. బీసీల కోసం చేసింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. ఓబీసీ కులగణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారన్నారు. ఇలాంటి సమయంలో మోదీకి బీసీల ఆత్మగౌరవం గుర్తుకు వచ్చిందా? అన్నారు. ఐఐటీ, ఐఐఎంలలో రిజర్వేషన్లు కావాలని కోర్టుకు వెళ్తే... అవకాశం లేదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందన్నారు.ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా కావాలని అడిగిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇప్పుడు నరేంద్ర మోదీ పక్కన చేరారని విమర్శించారు. పవన్ కల్యాణ్‌ను బీజేపీ వాళ్ళు వాడుకుంటున్నారని ఆరోపించారు. బీసీల గురించి చెబుతున్న పవన్ కల్యాణ్ కాపు వ్యక్తి అన్నారు. ప్రయివేటు పరిశ్రమలలో రిజర్వేషన్స్ ఎందుకు అడగలేదో చెప్పాలన్నారు. మోదీ ఓబీసీలకు చేస్తున్న మోసాన్ని అందరూ గమనించాలన్నారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసేది ఒక కాంగ్రెస్ పార్టీయే అన్నారు..

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

# స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు ( ఇయర్ ప్యానెల్)

**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, నవంబర్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. ఈరోజు ఆద్యంతం ఒడిదుడుకుల్లో సూచీలు కదలాడాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 16 పాయింట్లు కోల్పోయి 64,942కి పడిపోయింది. నిఫ్టీ 5 పాయింట్లు నష్టపోయి 19,406 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:సన్ ఫార్మా (1.95%), ఎన్టీపీసీ (1.51%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (1.20%), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (1.11%), యాక్సిస్ బ్యాంక్ (1.06%). టాప్ లూజర్స్:బజాజ్ ఫైనాన్స్ (-0.99%), రిలయన్స్ (-0.64%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (-0.63%), మహీంద్రా అండ్ మహీంద్రా (-0.52%), ఐటీసీ (-0.47%).





## పేరుకే అవి మసాజ్ సెంటర్లు.. లోపల జరిగేది మాత్రం పక్కా!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 6:** మసాజ్ సెంటర్లు అనగానే.. చీకటి కార్యకలాపాలు జరిగే ప్రాంతాలని పేరుబడ్డాయి. ఎందుకంటే.. చాలా సందర్భాల్లో తనిఖీల్లో బయటపడిన వ్యవహారాలు అలాంటివి మరి. మెట్రో నగరాల్లో అయితే.. మసాజ్ సెంటర్లు, ముసుగులో.. విచ్చలవిడితనం, అనైతిక వ్యవహారాలు జరుగుతాయి అన్నది అనేక సందర్భాల్లో వెలుగులోకి వచ్చాయి. తాజాగా విశాఖలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేశారు.విశాఖలో నిబంధనలు పాటించని స్పాలు, మసాజ్ సెంటర్ల పై పోలీసుల కేసులు పెడుతున్నారు. ఆదివారం రాత్రి సిటీలో వేరువేరు చోట్ల స్పాలలో ఆకస్మిక సోదాలు చేసిన పోలీసులు.. కొన్నిచోట్ల నిబంధనలు అతిక్రమించినట్టు గుర్తించారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు స్పా సెంటర్ల యాజమాన్యాలపై కేసులు నమోదు చేశారు. ఫోర్త్ టౌన్, ఎంవిపి, ద్వారక, టూ టౌన్ పోలీస్ స్టేషన్లో పరిధిలోను స్పా సెంటర్లలో తనిఖీలు చేశారు పోలీసులు. కొన్నింటిపై కేసులు పెట్టి మరికొన్నింటికీ సూచనలు జారీ చేశారు.మసాజ్ సెంటర్లో స్పాల నిర్వహణ కోసం ప్రత్యేకంగా అనుమతులు ఉండాలి. వాటి నిబంధనలు కచ్చితంగా పాటించాలి. కానీ.. విశాఖలోని కొన్ని స్పా సెంటర్లో నిబంధనలు తుంగలోకి తొక్కినట్టు తెలుస్తోంది. సరైన అనుమతులే లేకుండా కొన్ని స్పాలు నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో బయటపడినట్టు సమాచారం. లోపల జరుగుతున్న వ్యవహారాలు బయటకు రాకుండా.. నిర్వహణలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు గుర్తించారు పోలీసులు. లోపలికి యాక్సెస్ కూడా పరిమితంగానే పెట్టినట్టు తెలుస్తోంది.ఎవరైనా ఆకస్మిక తనిఖీలకు వెళ్తే.. వ్యవహారాలు బయటకు రాకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేసుకున్నట్టు పోలీసుల అనుమానిస్తున్నారు. అయితే సీపీగా అడిషనల్ డీజీ క్యాడర్‌లో ఉన్న రవిశంకర్ అయ్యనార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత రౌడీ షీటర్లు అసాంఘిక కార్యకలాపాలు అనైతిక వ్యవహారాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి.. నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తున్నారు. గీత దాటితే తాట తీస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో కఠినంగా వ్యవహరిస్తున్నారు.

## గాడిదపై నామినేషన్‌కు వచ్చాడు..

### అడ్డుకున్న పోలీసులకు అదిరిపోయే రీజన్ చెప్పాడు



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 6:** రాష్ట్రంలో ఎన్నికల హంగామా ఊపందుకుంది. నామినేషన్లను ఫైల్ చేయడంలో రకారకాల పద్దతులు, నిరసనలు చూస్తుంటాంకాని బాన్సువాడలో మాత్రం ఓ నిరుద్యోగి వినూత్న పద్దతిలో నామినేషన్ కు వచ్చి అందరి దృష్టిని ఆకర్షించాడు నిరుద్యోగి గాడిదను తీసుకువచ్చి ప్రభుత్వ పాలనను ఎండగడుతూ విన్నూత్నంగా నిరసన వ్యక్తం చేశాడు. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి స్వంత నియోజకవర్గంలో ఈ ఘటన జరగడం ఇప్పుడు అందరి దృష్టిని మరల్చింది.. బాన్సువాడ రిటర్నింగ్ అధికారి కార్యలయానికి ఓ యువకుడు గాడిదతో పాటుగా కోన్ని పత్రాలను తీసుకోని వచ్చాడుఅందరు లైట్ తీసుకున్నారు..కాని నేరుగా అతను బారికేడ్స్ దాటుకోని వేళ్లే ప్రయత్నం చేయడంతో ఆరా తీసిన పోలిసులు అవాక్కయ్యారు..బీర్కూరు మండలానికి చెందిన భాస్కర్ తెలంగాణ వచ్చిన తర్వాత కూడా తనకు ఉద్యోగం రాకపోవడంతో నామినేషన్ కేంద్రానికి గాడిదను ఆటోలో తీసుకువచ్చి నామినేషన్ కేంద్రానికి దానిపైకి వెళ్లేందుకు ప్రయత్నించాడు. గాడిద పై నామినేషన్ వేసి తన నిరసన తెలపాలని ప్రయత్నం చేయడంతో అతన్ని పోలిసులు అడ్డుకున్నారు..దాంతో అతడు అర్థనగ్నంగా అయిన వేళ్లి తన నామినేషన్ వేస్తానని ప్రయత్నం చేసాడు..కాని పోలిసులు అడ్డుకున్నారు నామినేషన్ కేంద్రం వద్ద గాడిదను అడ్డుకున్న పోలిసులు నిరుద్యోగిని మాత్రం నామినేషన్ కేంద్రంలోకి అనుమతించారు.

## గరం గరం మద్యం చాయ్'...

### ఈ చాయ్ వాలా గిరాకీ చూస్తే దిమ్మతిరగాల్సిందే



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 6:** జిహ్వాకో రుచి పుర్రెకోబుద్ధి అన్నట్లు ఓ వ్యక్తి తయారు చేయిన ఛాయ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. సాదారణంగా మద్యం ప్రియులు విస్కీ, రమ్, గుట్కా, మట్కా, సారా వంటి వాటిల్లో ఏదో ఒకటి ఫూటుగా కొట్టి వాడి మానాన వాడు పోతాడు. మరికొందరు దానిలో దీన్నీ, దీనిలో దాన్ని కలుసుకుని అదో రకమైనకిక్కానందం పొందుతాడు. కానీ ఓ వ్యక్తి మాత్రం మందు చుక్కతో అయిపోతున్నారు. చాయ్ ల్లో ఎన్ని రకాలున్నా, ఎన్ని రుచులున్నా నా ఓల్డ్ మాంక్ చాయ్ టేస్ట్ వేరప్పు అంటున్నాడీ చాయ్ వాలా.ఎలాగైతేనేం తన చాయ్‌కి గిరాకీ పెంచుకునేందుకు వెరైటీగా ఆలోచించి, పాపులారిటీ దక్కించుకున్నాడు. ఓ ఐడియా ఇతని జీవితాన్నే మార్చేసింది. ఓల్డ్ మాంక్ రమ్‌తో తయారు చేసిన గరం గరం చాయ్ కూడా ఈ టీవాలా గిరాకీనే తలకిందులు చేసింది.

ఏంగా టీ తయారు చేశాడండీ. ఛీ.. యాక్ ! మద్యంతో టీ తయారు చేయడమేంటని అనుకోకండి. రోడ్డు పక్కన పెట్టిన ఇతగాడి టీ కోట్టుకు ముందు కస్టమర్స్ క్యూకట్టి మరీ ఈ టీ రుచి చూస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీని కథేంటో మీరూ తెలుసుకోండి..గోవాలోని బీచ్‌లో రోడ్డు పక్కనున్న టీ దుఖాణంలో కనిపిస్తున్న దృశ్యం ఇది. ఈ వీడియోలో ఓ వ్యక్తి టీ తయారీలో వినూత్న ప్రయోగం చేయడాన్ని చూడొచ్చు. ఆ వ్యక్తి ఒక చిన్న కుండలో మద్యం పోసి, దానితో టీ తయారు చేస్తుంటాడు. ముందుగా చిన్న కుండను బాగా నిప్పుల్లో వేడి చేసి అందులో టీ తయారు చేసేందుకు అవసరమైన అన్ని పదార్థాలు స్పూన్‌తో వేయడం కనిపిస్తుంది. అయితే టీలో పాలకు బదులు ఇతగాడు పాత రమ్‌ను కలపడం వీడియోలో చూడొచ్చు. ఇలా తయారు చేసిన చాయ్‌కు 'ఓల్డ్ బాంక్ రమ్ చాయ్' అని పిలుస్తున్నారు. దీనికి చాయ్ ప్రియులే కాదు మద్యం ప్రియులు కూడా ఫిదా

## ఢిల్లీ వాయు కాలుష్యం అంశంలో కీలక వ్యాఖ్యలు చేసిన సుప్రీంకోర్టు



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 6:** ఢిల్లీ కాలుష్యం వ్యవహారంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఓ పిటిషన్ పై విచారణ సందర్భంగా సీజేఐ బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. దేశ రాజధాని ప్రాంతం, పరిసరాల్లో వాయు కాలుష్య ప్రమాదకర స్థాయికి చేరినప్పటికీ, పొరుగునే ఉన్న పంజాబ్ లో పంటల దహనం ఇంకా కొనసాగుతూనే ఉందని అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలుష్య నివారణ అనేది కాగితాలకే పరిమితమవుతోంది తప్ప, ఆచరణలో కనిపించడంలేదని వెల్లడించింది. ఈ సందర్భంగా, కాలుష్య నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని సీజేఐ ధర్మాసనం ప్రభుత్వాలను ప్రశ్నించింది. పరస్పర విమర్శలు చేసుకోవడం కట్టిపెట్టాలని, ఇది రాజకీయ పోరాటం కాదని స్పష్టం చేసింది. ఓసారి కాలుష్య బాధిత చిన్నారులను చూస్తే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థమవుతుందని హితవు పలికింది. ఢిల్లీలోనూ, పంజాబ్ లోనూ ఒకే పార్టీకి చెందిన ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయి కదా... ఇకనైనా పంట వ్యర్థాల దహనం వెంటనే ఆపాలి... మేం కోరుతున్నది ఇదే అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కాలుష్య కోరల్లో చిక్కి మనుషులు చ ని పో యే ం ద ు క ు అనుమతించలేమని తేల్చి చెప్పింది. ఈ సమయంలో వరినాట్లు కంటే ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ఉద్ఘాటించింది. పంట వ్యర్థాల దహనం నివారణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని పేర్కొంది. శుక్రవారం నాటికి దీనిపై చర్యలు తీసుకోవాలని సీజేఐ ధర్మాసనం ఆదేశించింది. సరి, బేసి విధానం, ఇతర ఆంక్షలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు మాత్రమేనని, పూర్తి స్థాయి పరిష్కారం కాదని వ్యాఖ్యానించింది. సరి, బేసి ఆంక్షలతో ఎప్పుడైనా మంచి ఫలితాలు వచ్చాయా? అని ఢిల్లీ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించింది.

## పువ్వులు లేకుండా బొకే ఇచ్చిన లీడర్.. నవ్వేసిన ప్రియాంక గాంధీ



ఇయ్యాల్టి న్యూస్, మధ్య ప్రదేశ్, నవంబర్ 6: ఎన్నికల ప్రచారంలో భాగంగా మధ్యప్రదేశ్ వెళ్లిన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ప్రియాంక గాంధీకి ఓ వింత అనుభవం ఎదురైంది. సభావేదికపై కాంగ్రెస్ నేత ఒకరు చేసిన పనికి ఆమె నవ్వాపుకోలేకపోయారు. ప్రియాంక నవ్వడంతో వేదికపై ఉన్న మిగతా లీడర్లతో పాటు సభకు హాజరైన జనం కూడా నవ్వేశారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. వేదికపైకి వచ్చిన ప్రియాంక గాంధీని స్వాగతించే క్రమంలో పార్టీ స్థానిక లీడర్ దేవేంద్ర యాదవ్ ఆమెకు బొకే అందజేశారు. దానిని అందుకున్న ప్రియాంక.. బొకేలో పువ్వులు లేకపోవడం చూసి ఇదేంటని అడుగుతూ నవ్వేశారు.ఖాళీ బొకేను చూసిన మిగతా లీడర్లు కూడా ఆమె నవ్వుతో శ్రుతి కలిపారు. అనంతరం సభలో ప్రసంగిస్తూ ప్రియాంక ఈ బొకే ఉదంతాన్ని ప్రస్తావించారు. తాను ఇంతకుముందే ఓ బొకే అందుకున్నానని చెప్పారు. అది అచ్చంగా బీజేపీ లీడర్లు ఇస్తున్న హామీల్లాగే ఖాళీగా ఉందని చెప్పడంతో జనం విరగబడి నవ్వారు. ఇండోర్ సభలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వీడియోను కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్ లో షేర్ చేయడంతో అది కాస్తా వైరల్ గా మారింది.

## వివాదంలో ఐదు వందల ఏళ్ల నాటి ఆలయం..

### రహస్య గదుల స్వాధీనానికి పురావస్తు శాఖ ప్రయత్నం.



**ఇయ్యాల్టి న్యూస్,తమిళనాడు, నవంబర్ 6:** తమిళనాడులో వందల ఏళ్ల క్రితం నిర్మించిన ఎన్నో ఆలయాలు ఉన్నాయి.. దక్షిణ భారతదేశంలో ఇక్కడ ఉన్నన్ని భారీ నిర్మాణాలతో కూడిన ఆలయాలు మరెక్కడా లేవు. అలాంటి దేవాలయాల్లో ఒకటి తమిళనడులోని వెల్లూరులో ఉన్న జలకండేశ్వర ఆలయం. ఇపుడు ఈ ఆలయం కేంద్రంగా వివాదం నెలకొంది. క్రీ.శ 1550 లో విజయ నగర రాజుల పాలన సమయంలో స్వయంభువు వెలసిన శివలింగం ఉండేది. ఆ సమయంలో అక్కడ ఆలయాన్ని నిర్మించారు. శివలింగం ఉన్న ప్రాంతం నీటితో నిండి ఉండడంతో ఆలయం జలకండేశ్వర ఆలయంగా ప్రాచుర్యం పొందింది. ఆ తర్వాత ఆలయం పురావస్తు శాఖ అధికారులు ఆధీనంలోకి వెళ్ళిపోయింది.1981లో ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేయాలని భావించినా పురావస్తు శాఖ అధికారుల అనుమతి లేకపోవడంతో రహస్యంగా అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. భక్తుల మనోభావాల దృష్ట్యా వివాదానికి కారణమవుతుందని అప్పట్లో పురావస్తు శాఖ పట్టించుకోలేదు. అప్పటి నుంచి జలకండేశ్వర ధర్మ స్థాపన అనే ట్రస్టు ఆధ్వర్యంలో ఆలయం నిర్వహణ జరుగుతూ వస్తోంది. ఇటీవల తమిళనాడు ప్రభుత్వం ఆలయ నిర్వహణను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగేలా కోర్టు ద్వారా అనుమతి కోరింది. కోర్టు నుంచి అనుకూల తీర్పు వచ్చినా ఆలయం నిర్వహణ చూస్తున్న జలకండేశ్వర ధర్మ స్థాపన ట్రస్టు సభ్యులు వ్యతిరేకిస్తూ వస్తున్నారు.చిదంబరం లోని నటరాజ స్వామి ఆలయంలో దీక్షితుల వర్గం వివాదం మాదిరిగా ఇక్కడ కూడా ప్రభుత్వం, ట్రస్టు అధ్య వివాదం నడుస్తోంది. ఆలయం వేలూరు ఫోర్ట్ ప్రాంగణంలో ఉంటుంది. ఆలయం లోపల కొన్ని గదులు ఉన్నాయి.. భక్తులకు ప్రవేశం లేని ఈ గదులను రహస్య గదులుగా పిలుస్తారు. గదుల్లో ఆలయానికి సంబంధించిన విలువైన సంపద అక్కడే దాచుతారు. ఈ గదులను స్వాధీనం చేసుకునేందుకు ఆదివారం పురావస్తు శాఖ అధికారులు బృందం ఆలయంలోకి వెళ్ళింది.

## ట్రంపా మజాకా... న్యూయార్క్ అటార్నీపైనే ఫైర్...



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 6:** అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ న్యూయార్క్ ట్రయల్ కోర్టులో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఫ్యామిలీ బిజినెస్‌కు చెందిన కేసులో ఆయన జడ్జితో వాదించారు. పదేపదే జడ్జిను తప్పుపట్టేందుకు ట్రంప్ ప్రయత్నించారు. సుమారు నాలుగు గంటల పాటు ట్రంప్.. కోర్టులో విచారణ ఎదుర్కొన్నారు. తానేమీ బ్యాంకులను మోసం చేయలేదన్నారు. ట్రంప్ సంస్థ తమ ఆస్తులను విలువను అధికంగా చూపి, బ్యాంకుల వద్ద నుంచి అధిక మోతాదులో రుణాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ కేసులో ట్రంప్ సంస్థపై 250 మిలియన్ల డాలర్ల జరిమానా విధించాలని ప్రాసిక్యూటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసులో ట్రంప్ కోర్టు విచారణకు హాజరయ్యారు. మన్‌హటన్ ఫెడరల్ కోర్టురూమ్‌లో ఆయన విచారణ ఎదుర్కొన్నారు. ఫ్లోరిడాలోని మార్‌ఏ లాగో ఎస్టేట్, న్యూయార్క్‌లోని ట్రంప్ టవర్, స్కాట్‌లాండ్‌లోని గోల్ఫ్ కోర్స్ ప్రాపర్టీల విలువ ఎంతో చెప్పాలని ప్రాసిక్యూటర్లు డిమాండ్ చేశారు. తన విలువ బిలియన్ల డాలర్లు ఉంటుందని ట్రంప్ కోర్టులో తెలిపారు. తన పర్సనల్ ఇమేజ్‌తో ప్రాపర్టీ ఆస్తుల విలువ పెరిగినట్లు చెప్పారు. న్యూయార్క్ అటార్నీ జనరల్ లిటిటా జేమ్స్ ఈ కేసును దాఖలు చేశారు. ట్రంప్ కంపెనీ తమ ఆస్తుల విలువను అధికంగా చూపించినట్లు అటార్నీ తన కేసులో ఆరోపించారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
చూసి మురా్వలె
బుధవారం 8, నవంబర్ 2023


# స్పోర్ట్స్ వేర్‌లో సాక్షి మాలిక్ స్టన్నింగ్ ఫోజులు..
# వావ్ అంటున్న నెటిజన్లు .!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 7: యాడ్స్, మోడలింగ్ తో కెరియర్ ప్రారంభించిన బాలీవుడ్ హాట్ బ్యూటీ సాక్షి మాలిక్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోనూ కె తిటు కి సినిమాలో బామ్ డిగ్గీ డిగ్గీ సాంగ్ అదిరిపోయే స్టెప్పులు వేసిన ఈ ముద్దుగుమ్మ కుర్రకారు గండెల్ని కొల్లగొట్టింది. ఓవైపు మోడలింగ్, యాడ్స్ చేసుకుంటూ, సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉండే ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఓ వైపు సినిమాల్లో ఫుల్ బిజీగా ఉంటూనే సోషల్ మీడియాలోనూ అమీ జాక్సన్ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఔట్ ఫిట్లు ధరిస్తూ... తన హాట్ హాట్ ఫొటోలను నెట్టింట షేర్ చేస్తూ పోరగాళ్ల కుర్రకారు గుండెల్లో హీటు పుట్టిస్తుంది.

## ఈ ఫోటోలో సమంత పట్టుకున్నబ్యాగ్ కాస్ట్ ఎంతో తెలుసా..? వింటే షాకే ...?



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 7: సెలబ్రెటీలువాడే వస్తువులు ఎప్పటికప్పుడు వైరల్ అవుతుంటాయి. కాస్త డిఫరెంట్ గా కనిపిస్తే చాలు. వాటి కాస్ట్ గురించి ఆరా తీస్తుంటారు ఫ్యాన్స్. తాజాగా సమంత బ్యాగ్ కూడా అలాగే వైరల్ అవుతోంది.టాలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ల లిస్ట్ లో సమంత పేరు ఖచ్చితంగా ఉంటుంది. దాదాపు 20 ఏళ్ళుగా ఇండస్ట్రీలో కొనసాగుతోన్న సమంత.. ఏజ్ పెరిగే కొద్ది తన గ్లామర్ ను కూడా పెంచుకుంటూ పోతోంది. నాగచైతన్యతో ప్రేమ.. పెళ్ళి.. విడాకులు.. ఇలా ఎన్నో ఒడిదుడుకులు వచ్చినా.. సింగిల్ హీరోయిన్ గా జీవితాన్నినెట్టుకొస్తోంది. ఏ విషయంలో భయపడకుండా సాగిపోతోంది సమంత.రీసెంట్ గా సినిమాలకు విరాపం ప్రకటించింది సమంత, ఏడాది పాటు సినిమాలు ముట్టుకోకుండా తను ఇబ్బంది పడుతున్న అనారోగ్య సమస్యల నుంచి ముందు దూరంఅవ్వాలి అని ట్రీట్మెంట్ తీసుకుంటుంది. మయోసైటిస్ తో భాదపడుతున్న ఆమె.. షూటింగ్స్ కు బ్రేక్ ఇచ్చి ఖాళీ టైమ్ లో ఎంజాయ్ చేస్తోంది.ఈమధ్య ఖుషి సినిమాతో సూపర్ హిట్ కొట్టిందిసమంత, అంతకు ముందు వరకూ వరుస ఫెయిల్యూర్స్ చూసిన బ్యూటీ.. విజయ్ దేవరకొండ జోడీగా నటించి మెప్పించింది. ఈ సినిమా తరువాత ఆమె సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. అయితే సమంత ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టీవ్ గా ఉంటుంది సమంత. ఎప్పటికప్పుడు ఫ్యాన్స్ తో తనకు సంబంధించిన అన్ని విషయాలను అభిమానులతో పంచుకునే సమంత ఎప్పటికప్పుడు తన గ్లామరస్ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ సందడి చేస్తున్నారు.ఎప్పటిలాగే సోషల్ మీడియాలో సందడి చేసింది సమంత. అయితే ఈసారి మాత్రం బ్లూ కలర్ డీప్ నెక్ డ్రెస్ లో .. కుర్రాళ్లకు కునుకు లేకుండా చేసింది బ్యూటీ. అయితే ఈ ఫోటోలు వైరల్ అవుతుండగానే.. కొంత మందిని మాత్రం సమంత చేతిలో ఉన్న బ్యాక్ ఆకర్శించింది. ఈ ఫోటో షూట్ లో.. సమంత చాలా స్టైలిష్ లుక్ లో కనిపించింది. ఇక ఈ ఫోటోలలో సమంత తన చేతిలో ఒక చిన్న హ్యాండ్ బ్యాగ్ పట్టుకొని కనిపించింది. చాలా మంది దృష్టిని ఈ హ్యాండ్ బ్యాగ్ ఆకర్షించింది. ఈ క్రమంలోనే ఈ హ్యాండ్ బ్యాగ్ ధర ఎంత ఉంటుందని ఆరా తీయడం మొదలుపెట్టారు. సమంత ఈ హ్యాండ్ బ్యాగ్ ప్రత్యేకంగా డిజైన్ చేయించుకున్నారని తెలుస్తోంది. అంతే కాదు ఆ బ్యాగ్ ఖరీదు అక్షరాలా 10 లక్షలు అని సమాచారం. ఓ చిన్న బ్యాక్ కాస్ట్ 10 లక్షలా.. అని అంతా నోరు వెళ్ళబెట్టుకుని షాక్ అవుతున్నారు. ప్రస్తుతం ఈ న్యూస్ వైరల్ అవుతోంది. 10 లక్షలంటే ఓ చిన్న కుటుంబం సెటిల్ అయ్యేంత మనీతో.. ఓ చిన్న బ్యాక్ కొనింది గా సమంతా అంటూ.. షాక్ అవుతున్నారు.

## అవి చూడను కాబట్టే ప్రశాంతంగా ఉన్నాను... ఆలియా భట్ కామెంట్స్ వైరల్..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 7: బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్లలో ఆలియా భట్ కూడా ఒకరు. కెరీర్ మంచి జోరు మీద ఉన్నప్పుడు.. బాలీవుడ్ హీరో రణ్ బీర్ కపూర్ నుపెళ్లాడి.. ఓ పాపకు వెంటనే జన్మనిచ్చిన ఆలియా భట్.. సినిమాకు కాస్త విరామం తీసుకుని.. ప్రస్తుతం యాక్టీవ్ అవుతున్నారు. పెళ్ళి తరువాత కూడా ఏమాత్రం గ్లామర్ తగ్గకుండా అదే ఫిట్ నెస్ ను మెయిటేన్ చేస్తుంది ఆలియా భట్. ఆర్ఆర్ఆర్ సినిమాతో సౌత్ ఎంట్రీ ఇచ్చింది ఆలియా భట్. ఈసినిమాతో ఆస్కార్ వరకూ వెళ్లడంతో పాటు.. పాన్ ఇండియాహీరోయిన్ గా అవకాశాలు సాధిస్తోంది. ఇక ఈసినిమా తరువాత సౌత్ లో మరో సినిమా చేయలేదు బ్యూటీ. ప్రస్తుతం బాలీవుడ్ సినిమాలపైనే దృష్టిపెట్టింది. ఇక తాజాగా ఆలియా భట్ చేసిన కొన్ని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ మధ్య జాతీయ అవార్డ్ సాధించింది ఆలియా భట్. భర్త రణ్ బీర్ కపూర్ తోకలిసి అవార్డ్ వేడుకల్లో మెరిసిపోయింది బ్యూటీ. అయితే పెళ్లి చీరలో జాతీయ అవార్డును అందుకొని అందరి దృష్టిని ఆకర్షించింది అందాభామ అలియాభట్. ఈ విషయంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. ఆ చీర నాకు ప్రాణం. ఏదైనా పెద్ద ఈవెంట్ అయితే ముందు గుర్తొచ్చేది ఆ చీరే. నాకు నగలపై కూడా ఇంట్రెస్టుండదు. ఆ చీర అంటే మాత్రం ఎందుకో పిచ్చి అంటూ చెప్పుకొచ్చింది .ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్లు.. ఎక్కువగా ఫ్యాషన్ డ్రెస్ లు.. అది కూడా హాట్ షో చేస్తూ కనిపిస్తారు. అకేషన్లలో వారి డ్రస్సింగ్ స్టైల్ చూస్తే మతి పోవాల్సిందే. కాని ఆలియా భట్ మాత్రం వాటికి డిఫెంట్ గా ఉంటుంది. ఆమె ఈ విషయంలో మాట్లాడుతూ.. సాధారణంగా నాలాంటి ఆడవాళ్లు ఇలాంటి వేడుకల్లో కొత్తకొత్త డ్రస్సులో కనిపించాలనుకుంటారు. నేను మాత్రం ఆ చీరలోనే కనిపించాలనుకుంటా. నాకు అదో తృప్తి అని అంటోంది అలియా భట్. ఇక ట్రోలింగ్స్ గురించి సోషల్ మీడియా గురించి కూడా మాట్లాడింది బ్యూటీ. తనపై వస్తున్న ట్రోల్స్ గురించి స్పందిస్తూ.. సెలబ్రిటీలపై ఇలాంటివి కామన్.. మనం ప్రశాంతంగా ఉండాలన్నా.. ఫ్యామిలీ కూడా ప్రశాంతంగా ఉండాలనుకుంటే ముఖ్యంగా మనం సోషల్‌మీడియాకు దూరంగా ఉండాలి. అక్కడి కామెంట్స్ చదివినా, చూసినా మనశ్శాంతి ఉండదు అన్నారు .


## వైరల్ అవుతున్న సూపర్ స్టార్ మహేష్ బాబు స్వెట్ ?షర్ట్.. కాస్ట్ తెలిస్తే కళ్లు తిరగాల్సిందే.



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 7: సూపర్ స్టార్ మహేష్ బాబు.. టాలీవుడ్ కాస్టీ హీరోలలో ఒకరు. సూపర్ స్టార్ రెమ్యూనరేషన్ 100 కోట్లకు చేరిందని టాక్. ప్రస్తుతం త్రివిక్రమ్ డైరెక్షన్ లో సినిమా చేస్తోన్న మహేష్.. ఆతరువాత రాజమౌళితో పాన్ వరల్డ్ సినిమాకు రెడీ అవుతున్నాడు. ఈసినిమా తరువాత సూపర్ స్టార్ రేంజ్ ఎక్కడికి వేళ్తుందా అని ఫ్యాన్స్ తో ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. కాగా ప్రస్తుతం రిలీజ్ కు రెడీ అవుతున్న గుంటూరు కారం సినిమాకు సబంధించి అప్ డేట్స్ వరుసగా వస్తున్నాయి. ఈ అప్ డేట్స్ ఫ్యాన్స్ ను ఉర్రూతలూగిస్తున్నాయి. ఇక అది పక్కన పెడితే కాస్టీ వస్తువులు వాడటంలో మహేష్ బాబురికార్డ్ వేరు. ఆయన వేసుకునే షర్ట్స్ , వాచ్, తిరిగే కార్లు.. అన్నీ లగ్జరీగానే ఉంటాయి. తాజాగా మహేష్ బాబు వేసుకున్న ఆరేంజ్ ఫుల్ హ్యాండ్స్ స్వెట్ షర్ట్ కాస్ట్ వైరల్ అవుతోంది. రీసెంట్ గా మహేష్ బాబు ఓ ప్రైవేట్ ఈవెంట్ లో పాల్గొన్నారు. ఇదే ఈవెంట్ లో విక్టరీ వెంకటేష్ కూడా సందడి చేశారు. పెద్దోడితో కలిసి చిన్నోడు చిన్నోడు సరదాగా గడిపారు. వీరిద్దరికి సంబంధించిన ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలయ్యాయి. ఇక వెంకీతో కలిసి ఉన్న ఫోటోను సూపర్ స్టార్ మహేష్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. పెద్దోడు పక్కన ఉంటే ఎంతో సరదాగా ఉంటుందంటూ వెంకటేశ్ తో కలిసి దిగిన ఫోటోను షేర్ చేశారు మహేష్. ఈ ఫోటో క్షణాల్లోనే వైరలయ్యింది. అయితే అందులో మహేష్ ఆరెంజ్ కలర్ స్వెట్ షర్ట్ లో సూపర్ హ్యాండ్సమ్ గా కనిపించారు మహేష్. స్టైలీష్ గా ఉన్నాడు. 50 ఏళ్లు దగ్గరకు వస్తున్నా.. ఆయన అందం ఏమాత్రం తగ్గలేదు. ఇక ఆయన వేసుకున్న షర్ట్ గురించి సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ షర్ట్ ధర గురించి నెట్టింట చర్చ జరుగుతుంది. మహేష్ ధరించిన బాబు వేసుకున్న హీర్మేస్ స్వెట్‌షర్ట్ ధర 1,21,330 ఉంటుందట. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోస్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఈ షర్ట్ కాస్ట్ తెలుసుకుని మహేష్ బాబు ఫ్యాన్స్ ఇంకా వైరల్ చేస్తున్నారు.

## 'యాత్ర 2'లో సోనియాగాంధీ పాత్ర ఫస్ట్ లుక్ విడుదల..
### పాత్రలో ఎవరు నటించారంటే..!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 7: గత ఎన్నికలకు ముందు దివంగత రాజశేఖర్ రెడ్డి బయోపిక్ గా 'యాత్ర' సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మళ్లీ ఎన్నికల ముందు 'యాత్ర 2' వస్తోంది. ఈ చిత్రంలో వైఎస్ పాత్రను మమ్ముట్టి పోషిస్తుండగా... జగన్ పాత్రను తమిళ నటుడు జీవా పోషిస్తున్నారు. వైఎస్ మరణానికి ముందు, మరణం తర్వాత ఉన్న పరిస్థితులు, జగన్ సీఎం అయిన విధానాన్ని ఈ చిత్రంలో చూపించబోతున్నారు. 2024 ఫిబ్రవరి 8న ఈ సినిమాను విడుదల చేయనున్నారు. ఈ సినిమాలో చంద్రబాబు పాత్రను బాలీవుడ్ నటుడు మహేశ్ మంజ్రేకర్ పోషిస్తున్నట్టు సమాచారం. మరోవైపు సోనియాగాంధీ పాత్రలో జర్మనీ నటి సుజానే బెర్నెర్ట్ నటిస్తున్నారు. తాజాగా సోనియాగాంధీ పాత్ర ఫస్ట్ లుక్ ను మేకర్స్ విడుదల చేశారు. సుజానే బాలీవుడ్ లో సీరియల్స్, వెబ్ సిరీస్ లలో నటించారు. గతంలో మన్మోహన్ సింగ్ కు సంబంధించి తెరకెక్కిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' చిత్రంలో కూడా ఆమె సోనియా పాత్రను పోషించారు. ఈ చిత్రానికి మహి వీ రాఘవ్ దర్శకత్వం వహిస్తున్నారు. త్రీ ఆటమ్ లీవ్స్, శివ మేక, వీ సెల్యులాయిడ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



## చలిలో చెమటలు పట్టిస్తున్న శ్రియా శరణ్ అందాలు..
## జీరో సైజ్ అందాలతో టెంప్ట్ చేస్తున్న బ్యూటీ



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 7: 40 ఏళ్లు వచ్చినా ఏమాత్రం తగ్గడం లేదుశ్రియా శరణ్. ఆమె బ్యూటీసీక్రెట్ ఏంటో తెలియదు కాని.. కుర్ర హీరోయిన్లను మించి ఫిట్ నెస్, బ్యూటీని కాపాడుకుంటుంది శ్రియా. తాజాగా జీరో సైజు అందాలు ఆరబోస్తూ ఓ ఫోటో షూట్ లో కుర్రాళ్ళకు పిచ్చెక్కించేసింది బ్యూటీ.

## నేహా మాలిక్ ఘాటు అందాలు.. బికినీతోనే కుర్రాళ్లకు బీపీ లేపుతోంది..!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 7: నేహా మాలిక్.. తెలుగు సినీ ప్రేక్షకులకు ఈమె పేరు పెద్దగా తెలియకపోయినా బాలీవుడ్ ప్రజలకు, అలాగే నెటిజెన్లకు ఈమె చాలా బాగా తెలుసు. తన హాట్ హాట్ ఫొటోలతో ఎప్పటికప్పుడు కుర్రకారు గుండెల్లో హీటు పుట్టించే ఈ హాట్ బ్యూటీ... మోడల్ గా కెరియర్ ప్రారంభించింది. ఆ తర్వాత సీరియల్ నటిగా మారి యర్ లెస్ అనే సీరియల్ చేసింది. ఆ తర్వాత భన్వారీ కా జల్ అనే సినిమాతో హిందీలోకి అడుగు పట్టింది. ఇక ఆ తర్వాత ముసాఫిర్, గాంధీ ఫేర్ ఆ గియా, ఐ ప్రామిస్ వంటి చిత్రాల్లోనూ మెరిసి అందిరనీ ఆకట్టుకుంది.తాజాగా బికినీ లాంటి క్రీమ్ కలర్ డ్రెస్సు వేసుకొని నడుముతో పాటు ఎద అందాలను చూపిస్తోంది. నేహా మాలిక్ షేర్ చేసిన ఈ ఫొటోలు చూసిన నెటిజెన్లు పెద్ద ఎత్తున లైకులు, షేర్లు, కామెంట్లు చేస్తున్నారు. ఇన్నాళ్లూ ఈ అందాలు ఎందుకు దాచావు అమ్మడూ అంటూ తమ మనసులోని భావాలను కామెంట్ల రూపంలో వెల్లడిస్తున్నారు.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838